COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 08 జూన్, 2023.

## చిత్తూరు డెయిరీ భూముల్ని అమూల్‌కి కట్టబెట్టవద్దు
## – సిపిఐ(ఎం) డిమాండ్

చిత్తూరు సహకార డెయిరీ భూములన అమూల్‌కు కట్టబెట్టవద్దని సిపిఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

చిత్తూరు డెయిరీకి చెందిన 28.35 ఎకరాల్ని అమూల్‌కి 99 ఏళ్ళ లీజు ద్వారా కట్టబెట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం తగని పని. రాష్ట్రంలో సహకార డెయిరీలను బలోపేతం చేసి అటు పాడి రైతులకు, ఇటు వినియోగదార్లకు మేలు చేయవలసిన ప్రభుత్వం ఏకంగా వాటి స్థిరాస్తులను అమూల్‌కి అప్పగించడం దారుణం. పొరుగున ఉన్న కర్ణాటకలో నందిని డెయిరీకి నష్టం కలిగించేలా వ్యవహరించిన అమూల్‌ను ఆ రాష్ట్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. తమ రాష్ట్రంలో అమూల్ పాల సేకరణ ప్రక్రియను నిలిపివేయవలసిందిగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కేంద్ర సహకార మంత్రి అమిత్‌షాకు ఇటీవల లేఖ వ్రాశారు.

ఇరుగు పొరుగు రాష్ట్రాల్లో ప్రజలు, ప్రభుత్వాలు అమూల్‌ను వ్యతిరేకిస్తుంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇలా వ్యవహరించడం రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుంది. అమూల్‌కు లీజుకివ్వాలన్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో సహకార డెయిరీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) కోరుతున్నది.

**(వి. శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి